కమలానంద స్వామిని కలిసిన అర్చక సమాఖ్య

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : కమలానంద స్వామిని అర్చక సమాఖ్య కలిశారు. అర్చకులకు అండగా ఉంటాం అని కమలానంద భారతి స్వామి అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రప్రభుత్వంతో చర్చించి అర్చకుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు.నెల్లూరుకు విచ్చేసిన స్వామి వారిని బాబానగర్ విడిది కేంద్రంలో అర్చకసమాఖ్య నాయకులు ప్రసాదాచార్యులు, ఉదయగిరి శేషాచార్యులు స్వామి వారిని కలిసి అర్చకసమస్యలపై చర్చించారు. అర్చకుల జీతభత్యాలు, వేద పండితుల నియామకం, దేవాలయాల నిర్వహణ లాంటి అంశాలపై వారితో అర్చక సమాఖ్య కూలం కషంగా చర్చించారు. వేదం చదువుకున్న వారికి మంచి భవిష్య త్తుండే విధంగా కార్యాచరణ రూపొందించి వేద విద్యను ప్రోత్సహించడం తోపాటు సంస్కృతభాష అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని స్వామి వారు అన్నారు. స్వామి వారిని కలిసే ముందు సర్వే పల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి అర్చక సమాఖ్య వారు స్వామి వార్ల శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్ర మంలో సింహపురి ధార్మిక సంస్థ అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, శ్రీశైలంశ్రీధర్, అచ్యుత, నారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

మంగళవారం 18, జూన్ 2024 4పేజీలు

బక్రీద్ త్యాగానికి ప్రతీక

-కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : బక్రీద్ అనేది మనిషి త్యాగనిరతిని చాటిచెప్పే పండుగని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కొడుకునే బలిచ్చేందుకు సిద్ధమైన ప్రవక్త ఇబ్రహీం భక్తికి, త్యాగానికి గుర్తుగా ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ఆయన గౌరవార్థం ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను జరుపుకొంటారని తెలిపారు. త్యాగ నిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగ ద్వేషాలను విడిచిపెట్టి మానవత్వంతో వ్యవహరించే గొప్పనీతి బక్రీద్ పండుగలో దాగుందన్నారు. ప్రపంచానికి దానగుణాన్ని, దయాగుణాన్ని, చాటి చెప్పడంలో ఉన్న ఆనందాన్ని బక్రీద్ తెలియజేస్తుందన్నారు. అలాగే సహనం సమానత్వం బోధించే బక్రీద్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దయ జాలి లాంటి సద్గుణాలు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని బక్రీద్ పండుగ తెలియజేస్తునదన్న వాస్తవాన్ని గుర్తెరిగి పరస్పర సోదరభావంతో మసలుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

మంత్రులు ఆనం రామ నారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : బక్రీద్ వేడుకల్లోపాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అందరి సహకారంతో త్వరలో బారా షహీద్దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడి చేశారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాను పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరి సహకారంతో భవిష్యత్తులో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండుగ అందరి ఇళ్లల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ముందుగా దర్గాకు విచ్చేసిన ఎంపీ, మంత్రులకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వారి వెంట జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్అజీజ్‌తో పాటు ముస్లీంమత పెద్దలు పాల్గొన్నారు.

కువైట్‌లో మృతి చెందిన

కార్మికుల పట్ల ప్రధాని నిర్లక్ష్య వైఖరిని ఖండించండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: దక్షిణ కువైట్లో మృతి చెందిన కూలీలకు ఆ ప్రభుత్వం ఇచ్చే 50 లక్షల రూపాయలు భారతదేశ ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏఐటియుసి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్ డిమాండ్ చేశారు సోమవారం నెల్లూరులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కానీ దేశంలో కూలి పని కోసం వెళ్లిన భారతదేశంలో చెందిన కార్మికులు అక్కడ చనిపోతే ఆ దేశం ఎంబసీ ఆ దేశ ప్రభుత్వాన్ని తో మాట్లాడి వారికి ఆర్థికంగా సహకారాన్ని అందించాలని ప్రధానమంత్రి డిమాండ్ చేయకపోగా వారికి ఎగ్జిబిషన్ కింద కేవలం రెండు లక్షల రూపాయలు అందిస్తానని చెప్పడం పట్ల ప్రధానమంత్రికి దేశంలోని కార్మికుల పట్లఏవిధంగాఅభిమానం ఉన్నదో అర్థమవుతుందని శంకర్ కిషోర్ అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం ఓడి గెలిచిందని ఒక్కసారి గుర్తు చేసుకోవాలి గతంలో ఉన్న మెజారిటీ ఈరోజు దేశ ప్రజలు బిజెపికి అందించలేదంటే బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే అందుకు కారణమని అదేవిధంగా పార్లమెంటులో జాతీయ నాయకుల విగ్రహాలను కూడా తొలగించటం పట్ల బిజెపి వైఖరి జాతీయ నాయకుల పట్ల ఏ విధమైన ఉందో అర్థమవుతుంది అన్నారు ఏది ఏమైనా నరేంద్ర మోడీ మూడోసారి అధికారం చేపట్టిన తరువాత జరిగిన పరిణామాలు చూస్తుంటే భారతదేశం త్వరలో మతపరమైన దేశంగా మారేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టారు అందుకు కార్మిక సంఘాలన్నీ ఏకమై పోరాడాలని శంకర్ కిషోర్ అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి విరామరాజు, రైతు సంఘంజిల్లాఅధ్యక్షులు షేక్. శాన్వాస్ లు పాల్గొన్నారు

వాహనాలపై పెద్దపులి దాడి

ఉలిక్కిపడ్డ అటవీప్రాంత గ్రామ ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారి కదిరి నాయుడి పల్లి వద్ద రహదారిపై వెళ్తున్న వాహనాలపై పెద్దపులి దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనలో ఒక్కసారిగా రహదారిపైకి పెద్దపులి రావడం వచ్చిన వెంటనే వాహనం పై దాడి చేయడంతో వాహనంలోని ప్రయాణికులు భయ భ్రాంతులకు గుర య్యారు. పెద్దపులి సంచరించడంతో అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ భయపడుతున్నారు. ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తుల సమాచారం ఇవ్వడంతో అడవి పరిసర ప్రాంతాలలో గట్టిగా గస్తీ నిర్వహిస్తున్నారు.

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ఆనం

విశాలాంధ్ర–అనంతసాగరం : ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా అక్కున చేర్చుకునే గుణం, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ, మంచి మనస్తత్వం కలిగిన ఏకైక నేత, ఆత్మకూరు అభివృద్ధికి ప్రధాత అయిన ఆనం రామనారాయణ రెడ్డి ను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో దేవాదాయ శాఖ మంత్రిగా కేటాయించడంతో,సోమవారం అనంతసాగరం మండల టిడిపి సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ యోగు పెంచలయ్య, మండల టీడీపీ మైనార్టీనాయకులు షేక్ ఖాసిం భాషా విశాలాంధ్రతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఆనంకు మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కడంపై ప్రత్యేక అభినందనలు తెలిపారు. పట్టు వదలని బట్టి విక్రమార్కుడిని వలె అభివృద్ధి మంత్రంతో నియోజకవర్గాన్ని బంగారు బాట వేసే ఆనం రామనారాయణ రెడ్డి పట్ల మండలనాయకులు ప్రజలు ఆనందోత్సవాలలో ఉన్నారని, మంత్రి ఆనంపై దేవుని ఆశీస్సులు మెండుగా ఉన్నందున ఎక్కడ నెగ్గాలో రాజకీయ దక్షత కలిగిన అనం కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు.సోమశిల హైలెవల్ కెనాల్ పనులు, నిరుద్యోగం, కూలీల వలసలు వంటి వివిధ నియోజకవర్గ స్థాయి సమస్యలకు పరిష్కరించే అభివృద్ధి ప్రధాత ఆనం రామనారాయణ రెడ్డే నని,ఆశ భావం వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక మండలంలో ధార్మిక చింతనలతో,విశిష్టత, కరుణకు సమానత్వానికి,దాతృత్వానికి ప్రతిక అయిన ఈద్–ఉల్ –జూహ పండుగను జరుపుకున్న ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ఇంటూరిని కలిసి

శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీటీఎఫ్

విశాలాంధ్ర– కందుకూరు రూరల్: ఏపీటీఎఫ్ కందుకూరు జోన్ బాధ్యులు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నీ కలిసి హర్దిక శుభాకాంక్షలు తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ సమస్యల మీద మెమోరాండం ఇవ్వడం మైనది.ముఖ్యంగా జీవో నంబర్ 117 రద్దు చేయాలని, సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు కొనసాగించాలని, యాప్లు లు తగ్గించాలని, పిఆర్సి ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ డి.మునీర్ బాష, తోట శ్రీ నివాసులు, అర్రెబోయిన వెంకటేశ్వర్లు, టి.బాలకోటయ్య, ఎండి మెహరాజ్, ఎస్ ఎం హబీబ్,టి.చంద్రశేఖర్,టి.బాలకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, ఎస్.కె.మధు, కె.వి.ప్రసాద్,టి.మల్లి ఖార్జున్ మొదలైన వారు కలిశారు.

నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ చక్కా కేశవకు

డాక్టర్ రవ్వా శ్రీనుకు ఘన సన్మానం

విశాలాంధ్ర– కందుకూరు రూరల్ : చక్కా వెంకట కేశవరావు కు, రవ్వా శ్రీనివాసులకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా కందుకూరు వాసవి నగర్ నందు మురారిశెట్టి సుధీర్, కొత్తూరి సుధాకర్,కోటా కిషోర్,లైఫ్ స్టైల్ చిట్టి, ఆధ్వర్యంలో కందుకూరు నగర ఆర్యవైశ్యుల సహాయ సహకారంతో న్యాయవాది చిన్ని బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరి ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిలో చేసిన సేవా కార్యక్రమాలను గురించి సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యులకు తిలక్ వివరించారు. సన్మాన గ్రహీతలు చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టరేట్ రావటం పట్ల తమకు సామాజిక బాధ్యతను మరింత పెంచిందని, ఇప్పటి లాగానేసేవా కార్యక్రమాల్లో అందరి సహాయ సహకారంతోముందుకు సాగుతామని తెలిపారు.సన్మాన గ్రహీతలను గూర్చి వారు చేసిన సేవా కార్యక్రమాలను గూర్చి కాకుమాని ప్రవీణ్ కుమార్, నూకల సుబ్బారావు ఉపన్యసించారు. అనంతరం డాక్టర్ చక్కా కేశవను, డాక్టర్ రవ్వా శ్రీను ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. అంతకుముందు శ్రీ వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వేద ఆశీర్వచనం అందజేశారు. సభా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన తిలక్ ను మురారి శెట్టి వెంకటేష్, వేమూరిసుధాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ఆర్యవైశ్యులు వీరిరువురను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి నగర్ కమిటీ వారు, కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం వారు, వాసవి క్లబ్ వారు కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి ఎన్డీఏతోనే సాధ్యం: బీజేపి జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర – మనుబోలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన సుభిక్షంగా సాగాలని బీజేపి జిల్లా నేత బోలాశీను కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదిగారి సారధ్యంలో మూడవ సారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం అలాగే రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు సారధ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎటువంటి ఆటకం లేకుండా సుపరిపాలన అందించాలని కోరుతూ ఎన్డీఏ కూటమిలో చిచ్చుపెట్టానికి ఒక సెక్షన్ ఆఫ్ మీడియా, ప్రతిపక్షాలు, కోహనా మేధావులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఇంటూరిని ఆహ్వానించి న ముస్లిం సోదరులు

విశాలాంధ్ర –కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం 7వ వార్డు సంతోష్ నగర్ లో బక్రీదు పండగ సందర్భంగా ఎమ్మెల్యేని ఆహ్వానించిన సోదరుడు ముయిద్ ఆహ్వానం మేరకు, బక్రీద్ పండుగ రోజు వారి ఇంటికి వెళ్లి ఆత్మీయ విందు స్వీకరించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ఎమ్మెల్యే బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ రూబీ, ఖాదర్, గౌస్, ఖాదర్ వలీ, అహ్మద్ బాషా, మసూద్, అల్తాఫ్, జిలాని, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ

విశాలాంధ్ర–ఉదయగిరి: మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమాములు ఖురాన్ చదివి వినిపించి హదీస్ ప్రవచనాలను వివరించారు. త్యాగం కరుణ భక్తి విశ్వాసాలకు ప్రతీక ఈద్–ఉల్ అదా (బక్రీద్) పండుగను జరుపుకుంటారు. ఆయా గ్రామాల ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ప్రపంచ శాంతి కోసం దువా చేశారు. దేశంలో రాష్ట్రంలో శాంతి వెరిజల్లాలని కోరారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాకర సురేష్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

నేడు ఎమ్మెస్సార్ లో క్యాంపస్ ప్లేస్ మెంట్స్

విశాలాంధ్ర – కావలి : పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో జూన్ 18, 19 తేదీలలో బెంగుళూరు కు చెందిన 24/7.ఏఐ కంపెనీ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022, 2023, 2024 లో డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారు ఈ క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో పాల్గొనవచ్చని తెలిపారు. కస్టమర్ సర్వీస్ అడ్వైసర్ జాబ్ కు వార్షిక వేతనం రూ.2.9 లక్షల నుండి 3.5 లక్షలు వరకు ఉంటుందని, డిజిటల్ చాట్ అసోసియేట్ జాబ్ కు రూ.2.4 లక్షల నుండి 3 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ రెస్యూమ్, అన్నీ మార్కుల జాబితాల జెరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు తీసుకొని ఎంపికలకు హాజరు కావాలన్నారు. 17వ తేదీ లోగా రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7893679141, 9000660259, 7995042958 నంబర్లలో సంప్రదించవచ్చని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పల్లా శ్రీనివాస రావుకి

శుభాకాంక్షలు తెలిపిన ముచ్చు శ్రీను

విశాలాంధ్ర– కందుకూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ కి కందుకూరు టిడిపి పట్టణ కార్యదర్శి ముచ్చు శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో విశాఖపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసిన ఆయనకి ఈ నూతన బాధ్యతను విజయ వంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్యక్షుడిగా బీసీ ను నియమించడం ఆనందకరమని అన్నారు. చంద్రబాబుకి బీసీలపై ప్రత్యేక అభిమానం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీని నడిపించడంలో అద్భుతమైన పనితీరు కనబరిచిన పార్టీ సీనియర్ నేత రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్షంలో అనేక సమస్యలు, సవాలను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా పల్లా శ్రీనివాసరావు కూడా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

బోగోలులో

మానవ హక్కుల

కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర– బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద గల బచ్చు కృష్ణ కుమార్ పంచాయితీ పవన సముదాయంలో సోమవారం అఖిలభారత మానవ హక్కుల కార్యాలయం బోగోలు శాఖను ప్రారంభించింది కార్యాలయ ప్రారంభోత్సవానికి స్టేట్ చీఫ్ జి గంగన్న హెడ్ క్వార్టర్ కార్యదర్శి శివ సాగర్ కుమార్ నెల్లూరు జిల్లా చీఫ్ దాసరి సునీల్ విచ్చేశారు పై కార్యక్రమంలో బోగోలు మండల శాఖ కార్యనిర్వాహకులు ఎస్.కె నురుద్దీన్ బత్తల రవిచంద్ర దాసరి తిరుమల మల్లిసురేష్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు

దస్తావేజులు పోయిన

చల్లా మనోహర్, తండ్రి శ్రీరాములు, నివాసం: కొమ్మలపూడి గ్రామం, మనుబోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. నాయొక్క ఒరిజినల్ దస్తావేజులు కొమ్మలపూడి నుండి కె.ఆర్.పురానికి మోటారు సైకిల్పై పోవుతుండగా నా ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఈ దస్తావేజు నెంబరు 1179/1993 తేది: 15.07.1993. ఈ దస్తావేజులు ఎవ్వరికైనా దొరికిన యడల పై అడ్రస్సుకు గానీ క్రింది ఫోన్ నెంబరుకు గానీ తెలుపగలరు. అట్లు తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఫోన్ నెంబరు. 6304307115

ధ్యానం వ్యాధి నిరోధక శక్తి పెంపుదలకు దోహదం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేస్తే శరీరంలోని కణాలకు కూడా శక్తి వస్తుందని పిరమిడ్ మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి విద్యార్థులకు ఉద్బోధించారు. ఆదివారం సాయంత్రం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలోని రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో గర్ల్స్ హాస్టల్ విద్యార్థులతో వారు ధ్యానం చేయించారు. ధ్యానం వలన జ్ఞాపకశక్తి మెరుగుపడటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మెదడు బలోపేతం అవుతుందన్నారు. ఇవ్వడం ద్వారానే మనం సంపన్నులు అవుతామని బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ నిత్యం బోధిస్తుంటారని, అయితే తన వద్ద నిధులు లేవని రోజులో 24 గంటలు సమయం నిధిగా ఉన్నదని దానిని ప్రజలకు బోధనల ద్వారా అందిస్తూ సంపన్నుడిగా భావిస్తున్నానని పత్రీజీ తృప్తి పడడం ఆయన గొప్పతనానికి తార్కానంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఖాళీ సమయాల్లో విద్యార్థులు ఎక్కడైనా ధ్యానం చేసుకుని శక్తిని పొందాలని వారు కోరారు. కాలేజీ చైర్మన్ కే.ధనలక్ష్మి, వార్డెన్ నరసమ్మలు విద్యార్థినులను సమన్వయం చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు.

ఆది శంకరా చార్యులు ఉద్బోధం :

గంగలో మునిగిన,సముద్రంలో స్నానం చేసినా దానాలు చేసినా ముక్తి రాదు. ధ్యానం వల్లనే ఆత్మ జ్ఞానం కలుగుతుందన్న ఆదిశంకరాచార్యులు ఉద్బోధను పిరమిడ్ మాస్టర్ విద్యార్థులకు వివరించారు. వేమన శతకం నుండి పలు పద్యాలతో ధ్యానం ప్రాధాన్యతను వివరించారు.

భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్ -జూహ వేడుకలు

విశాలాంధ్ర-అనంతసాగరం : ఈద్-ఉల్ -జూహ పర్వదినాన్ని అనంతసాగరం మండల కేంద్రంలో సోమవారం ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు రెండవ అత్యంత పవిత్రమైన ముస్లింల పండుగ ఈద్-ఉల్ -జూహ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్ -జూహ ప్రార్థనలకు వచ్చే వారితో ప్రాంగణం సందడిగా మారాయి. మండలంలోని అన్ని గ్రామాలలోని ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో చేరుకుని ఈద్-ఉల్ -జూహ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహిక ప్రార్థనల తర్వాత మత గురువు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకునే త్యాగాల పండుగ బక్రీదు దేవుడు చూపిన సత్యమార్గంలో నడవడమే కాకుండా, త్యాగ గుణాన్ని తెలియజేస్తూ, అన్ని గుణాల్లో దాన గుణమే గొప్పదని చాటుతూ నిరుపేద కుటుంబాలకు తమ శక్తిమేరకు దానధర్మాలు చేస్తూ కొంతమందికైనా ఆకలి తీర్చి సంతృప్తిని చేకూర్చేటువంటి ధార్మిక చింతనల కలయికే ఈద్-ఉల్ -జూహ విశిష్టతని, కరుణకు సమానత్వానికి దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. ప్రార్థనలకు ఎలాంటి సమస్య తెలపకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

ముస్లింలకు ప్రకాశం కళాశాల అధినేత బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ముస్లిం సోదర, సోదరీమణులకు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థులకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు సోమవారం ఒక ప్రకటనలో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, త్యాగం, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షల త్యాగనిరతికి, ధర్మబద్ధతకు, దాతృత్వానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ, ఈ పండుగ జరుపుకొంటా రన్నారు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని చెప్పారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.

భక్తి శ్రద్ధలతో ఈద్గాలో ప్రార్థనలు

విశాలాంధ్ర - రాపూరు : బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం రాపూరు మండల కేంద్రంలో ఈద్గా (ప్రార్థన మందిరం)లో ముస్లిం సోద రులు రెండవ అత్యంత పవిత్ర మైన ముస్లింల పండుగ బక్రీద్ ఈద్-ఉల్ -జూహ వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. స్థానిక ఈద్గా (ప్రార్థన మందిరం) మైదానంలో ప్రార్థనలకు వచ్చే వారితో ప్రాంగణం సందడిగా మారాయి. మండలంలోని అన్ని గ్రా మాలలోని ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో చేరుకుని ఈద్-ఉల్ -జూహ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహిక ప్రార్థనల తర్వాత మత గురువు మాట్లాడుతూ ప్రపంచవ్యా ప్తంగా ముస్లిం సోదరులు జరుపు కు నే త్యాగాల పండుగ బక్రీదు దేవుడు చూపిన సత్యమార్గంలో నడవడమే కాకుండా,త్యాగ గుణాన్ని తెలియజే స్తూ, అన్ని గుణాల్లో దాన గుణమే గొప్పదని చాటుతూ నిరుపేద కు టుంబాలకు తమ శక్తిమేరకు దాన ధర్మాలు చేస్తూ కొంతమందికైనా ఆకలి తీర్చి సంతృప్తినిచేటువంటి ధార్మిక చింతనల కలయికే కరుణకు సమానత్వానికి దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పు కున్నారు.

ఆకలి వలస గ్రామంలో కురుగొండ్లకు ఘన సత్కారం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండ లంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామ నారాయణ రెడ్డి వస్తు న్న సందర్భంగా వేంకటగిరి నియోజ కవర్గ ఎంఎల్ఏ కురు గొండ్ల రామకృష్ణా పెంచలకోన క్షేత్రం నకు బయ లు దేరిన సందర్భంగా మార్గం మధ్య లో రాపూరు మండలంలోని ఆకలి వలస గ్రామం లో తెలుగు దేశం పార్టీ నాయకులు కురుగొండ్ల రామకృష్ణకు ఘనంగా సత్కరించారు.

సోమిరెడ్డికి చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో మూడవసారి గెలిచి సర్వేపల్లి చరిత్రను తిరగ రాసిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మండల కేంద్రంలోని మత్స్యకార గ్రామాల నాయకులు సోమిరెడ్డి చిత్రపటాన్ని ఆయనకు నెల్లూరులోని తన నివాసంలో సోమవారం బహుకరించారు. ఈ ఫోటోలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిలువెత్తు ఫోటో వెనుక భాగాన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో, యువగళం సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ తో కలిసి ఉన్న ఫోటోలను కూడా డిజైన్ చేశారు. అలాగే నియోజకవర్గంలోని మస్సే కార్లు ఎప్పుడు తమ వెంటే ఉంటారని మస్యకారు నాయకులు ఎల్లంగారి రమణయ్య, కోడూరు రవి, మేఘనాథ్ రమేష్, ఎల్లం గారి ఎల్లయ్య, పలికల సుధాకర్, కోడెల విజయ్ కుమార్, పోలిచర్ల పూర్ణచంద్రరావు సోమిరెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు టిడిపి ఇన్చార్జి కొత్తపల్లి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తనకు తన ఫోటోలు బహుకరించిన వారందరిని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించారని వారు తెలిపారు.

ఆనంను కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డిని రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు,మండల యువ నాయ కులు చెన్ను అశోక్ రెడ్డి అద్వార్యా న మండల నాయకులు మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఇ సుల్మ సూర్యప్రకాష్, సమయం ప్రసాద్ నాయుడు,పంగిలి పెంచలయ్య యాదవ్,మల్లి కార్జున,మండల నా యకులు, మంత్రి వర్యులు ఆనం రామ నారాయణ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శా లువాలతో, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

గోవధ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

: బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు : గోవధ నిషేధ చట్టం అమలు ఉన్న కారణంగా రాష్ట్రంలో ఎక్కడ గోవధ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా బిజెపి నేత బాల శీను పేర్కొన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడైనా గోవులను వధించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీక జిల్లాలో అనేక కార్యక్రమాలు హిందుముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి...అలాంటి ప్రశాంతమైన వాతావరణం కలిగిన జిల్లా లో కొంత మంది అవగాహన రాహిత్యం తో బక్రీద్ సందర్భంగా గోవులను వదించి విక్రయించే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని..అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర -బిట్రగుంట: ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులకు అతి పెద్ద రెండవ పవిత్ర పండుగ బక్రీదును బోగోలు మండలంలోని ఈద్గాల వద్ద సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథరావుపేట ఈద్గవద్ద మతగురువు ఇమామ్ వహీబ్ సామూహిక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు భగవంతుని సన్మార్గాలను బోధించారు.ఈద్గావద్దకు వచ్చిన యాచకులకు దాన ధర్మాలు నిర్వహించారు పై కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంకటనలు చోటు చేసుకోకుండా బిట్రగుంట ఎస్ ఐ భోజ్యానాయక్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలంలో బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎక్కువమంది ఎనిమిది గంటలకు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజులు చేశారు. త్యాగాలకు ప్రతిజ్ఞ చెప్పుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. నమాజులు అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. మండలంలోని బద్దెవోలు కాగితాలు పూరు, మడమనూరు ,వీరంపల్లి, కొలనుకుదురు గ్రామాల్లో బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి .మసీదులు ఈద్గాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం ముస్లిం సోదరులు కుర్బానీ గొవించి పంచి పెట్టారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

మంత్రి ఆనంని కలిసిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు సంతపేటలోని ఆనం నివాసానికి వెళ్లి ఆనంని వేమిరెడ్డి, నారాయణ,రూప్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆనం కుటుంబికులు వేమిరెడ్డి, నారాయణ, రూప్ కుమార్ యాదవ్ శాలువాలతో సత్కరించారు.నెల్లూరు సిటీతో పాటురాష్ట్ర అభివృద్ధిపైవారు సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కృష్ణపట్నం నాయకులు ఏకొల్లు కోదండ రామయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కార్యకర్తలు సోమవారం నెల్లూరులోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని తన నివాసం కలిసి విన్నవించారు. కృష్ణపట్నం గ్రామంలో ప్రధానంగా ఆక్వా రైతులు గత ప్రభుత్వం విధించిన విద్యుత్ ఛార్జీల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వారు సోమిరెడ్డి అడిగినట్లు నాయకులు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో చర్చించడం జరిగిందని అలాగే ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకు కృషి చేస్తానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బోనిగీ ఆనందయ్య, నాయకులు మామిడాల సీనయ్య, రాగాల శివకృష్ణ, కారంచేటి ప్రసాద్ శర్మ, పెదపాలెం సుబ్బయ్య, పసుపులేటి గోవిందయ్య, శ్రీధర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు కుమ్మర వీధి వద్ద గల చెన్నకేశవ స్వామి 19వ వార్షికోత్సవం కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం ఆలయ పండితుడు వేదగిరి వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించాడు నవగ్రహదర్శన సహిత విష్ణుహోమం శాంతిహోమం పూర్ణాహుతి కార్యక్రమాలకు వార్షికోత్సవ పూజా సమర్పణలో భాగంగా ఆలయ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు నిర్వహించారు, ఉభయ కర్తలుగా గనిపినేని నాగరాజు వెంకటేష్ మౌనికలు వ్యవహరించారు సాయంత్రం జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి చెక్క నారాయణ కుటుంబ సభ్యులు గనిపినేని నాగరాజు కుటుంబ సభ్యులు రూపాయ కర్తలుగా వ్యవహరించారు ఆద్యంతం కన్నుల పండుగగా జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు

రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి : మంత్రుల హామీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : నెల్లూరు నగరన వెలసిన శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి మంత్రి శ్రీ రంగనాథస్వామిని దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎంపీ, మంత్రులకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న ఎంపీ, మంత్రులకు అలంకార మండపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయంలోని అద్దాల మండపం,ఘాట్ ను ఎంపీ, మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక ప్రాశస్త్యంగల రంగనాథ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. మరో మూడేళ్లలోఆలయంలోని అద్దాల మండపం నిర్మించి వందేళ్లు పూర్తవుతుందని, అద్దాల మండపాన్ని అభివృద్ధిచేసేందుకు, అద్దాల మండపంలో చారిత్రక నేపథ్యంగల చిత్రాలను తిరిగి అందంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే ఆలయం వెనుక వైపు గల ఘాట్నుపూర్తిస్థాయిలో నిర్మించేందుకు మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఆలయ అర్చకులు, వాస్తు శాస్త్ర నిపుణులతో చర్చించి ఘాట్ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ అద్దాల మండపం, ఘాట్ అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే అధికారులతో మాట్లాడి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారని, ఇది మన అదృష్టంగా భావించాలని చెప్పారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎంపీవెల్లడించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు,ఈవో శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకు

కిరాణా సౌకర్యం తెచ్చిన అమేజాన్ ఫ్రెష్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 నగరాలకు విస్తరించినట్లు ప్రకటించిన అమేజాన్ ఇండియా. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారు మరియు '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 నగరాల్లో కస్టమర్స్ గొప్ప ఆదాలు ఆనందిస్తారు మరియు ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజ భరితమైన డీల్స్ పొందుతారు. శ్రీకాంత్శ్రీరామ్,డైరెక్టర్,అమేజాన్ ఫ్రెషన్ ఇన్ ఇలా అన్నారు, "అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ను పునః రూపు దిద్దుతోంది. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తినిత్యావసరాలు తెస్తాం. కస్టమర్స్ కు సేవలు అందించడానికి మావిస్తరణ దృష్టి కేంద్రీకరణలు మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తాము. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బ్యాక్, ఆఫర్స్,బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుంది."అమేజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం amazon.in పై ప్రత్యేకమైన యాప్-ఇన్-యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని మరియు తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, మరియు రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుంది. కస్టమర్స్ సులభమైన ఎంపిక నేవిగేషన్ ను ఇష్టపడతారు. నాణ్యత గల కిరాణా సరుకుల యొక్క పూర్తిఎంపికలో ఉత్తమమైన విలువను అందిస్తాయి. వ్యక్తి గత విడ్జెట్స్, బైఎగైన్ఆప్షన్, సేవ్చేసిన ప్రాధాన్యతలు ఇంకా ఎన్నో ఫీచర్స్ అమేజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడానికి సౌలభ్యం సౌకర్యంతో కస్టమర్స్కు సహాయపడతాయి. ప్రతి నెల 1నుండి7వరకు సూపర్ వేల్యూ డేస్తో కస్టమర్సుమ నెలవారీ బాస్కెట్ను విలువతో రూపొందించుకోవచ్చు.

కాకర్లకు మార్నేని, సంధి రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వరికుంటపాడు: వింజమూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు సంధి రెడ్డి అశోక్ చౌదరి. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతానికి కాకర్ల గెలుపుతో మంచి రోజులు వచ్చాయనిఅన్నారు. ముఖ్యంగా గడిచిన రెండేళ్లకు పైగా ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు తన సొంత నిధులతో నిర్వహించి ప్రతి పేద కుటుంబానికి మేలు చేయడం వల్ల ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు కాకర్లతోనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది అని నమ్మి అండగా నిలిచారని ఆయన అన్నారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు సేవా దృక్పథంతో ఉన్న వ్యక్తులను విడిచిపెట్టరని కాకర్ల గెలుపు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపే అందుకు నిదర్శనమని ఆయన అన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలులో వెలిసియున్న విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు చేయడంతో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక విష్ణు దేవాలయంలో అర్చకులు హనుమాచార్యులు శ్రీదేవి. భూదేవి సమేత చెన్నకేశవ స్వామికి వేద మంత్రాలతో సంప్రదాయ బద్ధంగా శాస్త్రోక్తకంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం స్వామివారికి వివిధ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఉభయ దాతలుగా ఏలూరు శ్రీధర్ రెడ్డి నీరజ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సుధాకర్,ప్రభాకర్ ,శివమ్మ, ధనుంజయ రెడ్డి, పొట్టి సుబ్బారావు, కోమలమ్మ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు.

త్యాగానికి ప్రతీకగా పండుగ బక్రీద్

విశాలాంధ్ర - కావలి : త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం పలువురు ముస్లిం సోదరులు ఆయన నివాసానికి విచ్చేయగా వారందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటున్నారని అన్నారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లిలందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని, నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.